


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

10 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### పెంచిన గ్యాస్,పెట్రోల్ ,డీజిల్ ధరల పెంపుకు గ్రామాలలో

# సిపిఎం నిరసన



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 9:-** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో జప్తివీరప్పగూడెం, అట్లాప్, యాద్గార్ పల్లి, బాదలాపురం గ్రామాలలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి, కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని మహిళల ఆర్థిక ప్రయోజనాల గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళలు మళ్లీ కట్టెల పొయ్యి పెట్టుకొని వంట చేసుకుని పరిస్థితి కల్పిస్తున్నదని ఆయన అన్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర పెంచడం వలన గృహ వినియోగదారులుపై అదనంగా భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కన్నెకంటి రామకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వస్కుల సూర్యం, సీతారాములు, నీరజ, నాగరాజు, ఆంజనేయులు, నాగ హుస్సేన్, వెంకన్న, నరేష్, చిరంజీవి పాల్గొన్నారు.






### మిర్యాలగూడలో బహుజన ముక్తి పార్టీ ఆధ్వర్యంలో

# జైల్ భరో ఆందోళన



**మిర్యాలగూడ ఏప్రిల్ 9:-** భారత్ ముక్తి మోర్చా, నేషనల్ ఓబీసీ మోర్చా, జాతీయ గోర్ బంజారా క్రాంతి సంఘ్, బహుజన్ క్రాంతి మోర్చా, రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా, రాష్ట్రీయ ముస్లిం మోర్చాల ద్వారా భారతదేశ వ్యాప్తంగా తలపెట్టిన జైల్ భరో కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర, నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులచే బుధవారం నిర్వహించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం పూలమాలలతో సత్కరించి ఘన నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న బహుజనులు, మహిళల పట్ల అన్యాయాలపై ప్రశ్నిస్తూ, దేశవ్యాప్తంగా కులగణన చేయాలని దాని ఆధారంగా వారి వాటాలను వారికి ఆర్థిక,సామాజిక, రాజకీయ అవకాశాలను కల్పించాలని, ఈవీఎం ఓటింగ్ విధానాన్ని రద్దుచేసి పూర్వం అవలంబించిన బ్యాలెట్ విధానంలో ఎన్నికలను నిర్వహించాలని ముఖ్య డిమాండ్లతో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం 1వ పోలీస్ స్టేషన్ వరకు ఆందోళన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు చెన్నబోయిన వెంకట నరసమ్మ, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహసిన్, కిరణ్, షమీ, కమ్మర సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇరాపురి రామకృష్ణ, వైహెచ్పిఎస్. సభ్యులు వజ్రగిరి వెంకన్న, పోల వెంకన్న, పోల వాస్,కడెం లక్ష్మణ్, బహుజన ముక్తి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# గడ్డిపల్లి సొసైటీ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన

## సొసైటీ చైర్మన్ గంటా సుధాకర్ రెడ్డి తహసీల్దార్ కవిత



**గరిడేపల్లి నవభూమి** రైతు సేవ సహకార సంఘం గడ్డిపల్లి సొసైటీ నందు సన్న రకం దాన్యం కొనుగోలు కేంద్రము గరిడేపల్లి మండల తహసీల్దారు కవితా సొసైటీ చైర్మన్ గంటా సుధాకర్ రెడ్డి ప్రారంభించినారు రైతులు ప్రభుత్వం వారు నిర్ణయించిన కొనుగోలు కేంద్రంలో యందు ధాన్యమును అమ్మి ప్రభుత్వం వారునిర్ణయించిన మద్దతు ధరను పొందగలరని కోరినారు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వీరభద్రయ్య ఆర్ ఐ ప్రవీణ్ కుమార్ వ్యవసాయ శాఖ ఏఈఓ త్రివేణి సొసైటీ మాజీ చైర్మన్ రామినేని వెంకటేశ్వర్లు మరియు సొసైటీ డైరెక్టర్స్, దొంగరి భద్రయ్య సంఘ సెక్రటరీ బచ్చు సైదయ్య రైతులు ఆరె పూరివెంకటేశ్వర్లు చిలక బత్తిని చంద్రయ్య సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 9:-** మహిళా శిశు సంక్షేమ శాఖ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ ఈదులగూడెం అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం బుధవారం నిర్వహించారు. సూపర్వైజర్ నాగమణి గర్భిణీ బాలింతలకు గర్భంలో శిశువు పడ్డ నుండి జననం వరకు 270 రోజులు గర్భిణీ పోషక విలువల ఆహారాన్ని తీసుకున్నట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందనీ బిడ్డ పుట్టిన గంటలోపే వచ్చే ముర్రు పాలను పట్టిస్తూ 6నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే తగించాలన్నారు. ఎటువంటి పానీయాలు తాపించకుండా 7వ నెల నుండి బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టి ప్రతిరోజు బిడ్డ తీసుకునే ఆహారాన్ని మోతాదు పెంచుతూ 24 నెలల వరకు అనగా 2సంవత్సరాలు (730) రోజులు మొత్తం 1,000 రోజుల వరకు జాగ్రత్త కాపాడుకుంటే బిడ్డ ఆరోగ్య పోషణ పరిస్థితి చాలా చురుగ్గా ఉంటుంది లేకుంటే లోప పోషణకు గురయ్యి శిశుమరాణాలకు దారితీస్తుందనీ గర్భస్థ శిశువు నుండి 2సంవత్సరాల వరకు, 1,000 రోజులు చాలా ముఖ్యమైన రోజులన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతి సిహెచ్.రామానుజమ్మ, జి.రజిత, ఎం.లలితమ్మ, హెల్పర్స్ ఆశా వర్కర్స్ నవ్య, స్రవంతి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ బాలికలు, మహిళలు పాల్గొన్నారు





### కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్

# ధరలను వెంటనే తగ్గించాలి

## సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు

**గరిడేపల్లి నవభూమి** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేసి, అనంతరం మండల తైసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం లో అధికారం లో వున్న బిజెపి ప్రభుత్వం, పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజల పైన మోపిందని ఆయన అన్నారు. భారతదేశం వెలిగిపోతుంది పేదరికం లేని దేశంగా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన సందర్భంగా మాట్లాడిన మాటలు అన్నీ నీటి బుడగల లాగా అయ్యాయని ఆయన అన్నారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచి పేదవారి నడ్డి విరచడమేనా మీరు చెప్పే మాటలు చేసే విధానాలు ఇవే అని ఆయన అన్నారు. నిత్యావసర ధరలు పెరిగి ప్రజలుఆర్థికంగా సతమతమవుతున్నటువంటిఈ పరిస్థితులలో వంటగ్యాసు ధర పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి ప్రజలను ఇంకొంచెం అణిచివేతకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడులకు కార్పొరేట్ శక్తులకు బడా బూర్జువా బడా భూస్వామ్య వ్యవస్థకు తలవంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అణచివేతకు గురి చేస్తుందని ఆయన అన్నారు కార్మిక వర్గం



ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పట్టించుకోకుండా, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి, ప్రజల పై మరింత ఆర్థిక భారాన్ని మోపుతూ, వున్నారని అన్నారు. పెంచిన వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, షైక్ నబిసాహెబ్, ఈద చిన్న భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### వంటగ్యాస్ సిలిండర్ ధరల పెంపుకు

# నిరసనగా ఎంసీపిఐయు రాస్తారోకో

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 9:-** ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ బుధవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎంసీపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, నల్గొండ జిల్లా కార్యదర్శి సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు కాశి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై మరో భారం మోపిందన్నారు. దేశంలో వంట గ్యాస్ సిలిండర్ ధరలను మళ్లీ పెంచింది గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీల ఎల్పిజి సిలిండర్ పై 50 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎంసిపిఐయు వ్యతిరేకిస్తుందన్నారు. పెంపు భారం ఉజ్వల యోజన (పిఎంయువై) కింద సబ్సిడీ పొందుతున్న లబ్ధిదారులు సబ్సిడీయేతర వినియోగదారులపై పడనున్నదన్నారు. ఇప్పటికే దేశంలో పెరుగుతున్న పలు వస్తువుల ధరలతో సతమతమవుతున్న




సాధారణ ప్రజలు మోడీ సర్కారు వంటగ్యాస్ ధరలను అమాంతంగా పెంచడంతో దిక్కు తోచని స్థితిలో ప్రజలు ఉన్నారని అన్నారు. తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఎదురైన నష్టాలను పూడ్చుకోవాలని ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచిందన్నారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతికూల ఆర్థిక, వాణిజ్య పరిస్థితుల నేపథ్యంలో మోడీ సర్కారు ధరల పెంపు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు పెట్రోలు, డీజిల్ పై రెండు రూపాయలు చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచిందన్నారు. కార్యక్రమంలో జ్యోతి, కిరణ్, వీరన్న, ఇమ్మానియేల్, మౌనిక, ఆశీర్వాదం, ముత్తయ్య, ప్రశాంత్, బాబు, శీను పాల్గొన్నారు

# ఆస్పత్రి భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి

**సూర్యాపేట.. నవభూమి, :** సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఆవరణలో నిర్మిస్తున్న 650 పడకల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో వైద్యాదికారులు, టీఎస్ఎంఐడీసీ ఇంజినీరింగ్ అధికారులతో నూతన భవన నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నూతన భవన నిర్మాణం ప్లానింగ్ ని పరిశీలించి ఏ అంతస్తులో ఏ డిపార్ట్మెంట్ వస్తుందో అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేసి మార్పులు కోసం టీఎస్ఎంఐడీసీ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డిపార్ట్మెంట్ వారీగా హెచ్ఓడీలతో సమీక్ష నిర్వహిస్తూ హాస్పిటల్ కి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. తదుపరి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం పెంచి త్వరగా పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకు రావాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, టీఎస్ఎంఐడీసీ సీఈ దేవేందర్, ఈఈ జైపాల్ రెడ్డి, హెచ్ఓడీలు, ఏఈలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అర్యోవంతమైన ఆహారాన్ని తీసుకోవాలి

### ఐసిడిఎస్ సూపవైజర్ రేవతి



**గరిడేపల్లి నవభూమి** గర్భిణీ శ్రీలు ఆరోగవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని తీసుకోవాలని ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ రేవతి అన్నారు బుధవారం మండల పరిధిలోని రాయిని గూడెం గ్రామం లోని అంగన్వాడీ 2 లో 15 రోజుల పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా ఆమె పాల్గొని మాట్లడుతూ గర్భిణీ స్త్రీ లకు మొదటి 100 రోజులు చాలా ముఖ్యం అని పలు గుడ్లు ఆకు కూరలు ఇలా బలమైన అహరం తీసుకున్నపుడే పుట్టే బిడ్డ ఆరోగ్యం గ ఉండటమే గాక తల్లి కూడా క్షేమంగా ఉంటారని సూచించారు అంతే కాకుండా గర్భవంతుల కు బాలింతలకు బరువు ఎత్తులు నమోదు చేసినట్లు తెలిపారు గర్భిణీ స్త్రీ లకు అంగన్వాడీ కేంద్రం లో ఆరోగ్యం సూత్రాలతో పాటు పౌస్టిక ఆహారం అందించబడుతుందని వివరించారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ నాగమణి చంద్ర కళా తో పాటు గర్భిణీ స్త్రీ లు బాలింత లు పలువురు పాల్గొన్నారు

## ప్రవర్తనపై అనుమానం పెనుభూతమై....భార్యను నరికి చంపిన భర్త



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 9:-** మరొకరితో వివాహేతర సంబంధం ఉందంటూ వేదించాడు... చివరకు భార్యను కత్తితో నరికి చంపాడు. ఈ ఘటన నల్గొండ జిల్లా అడవిదేవలపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పూజల బాల సైదులు అదే గ్రామానికి చెందిన నరసకుమారి(30) ను 2012 లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె. బాలసైదులు అడవిదేవులపల్లి గ్రామంలో పానీపూరి వ్యాపారం నిర్వహిస్తూ జీవనంసాగిస్తున్నాడు. చాల రోజుల నుండి నరసకుమారి ప్రవర్తనను బాలసైదులు అనుమానిస్తున్నాడని, భార్యకు వివాహేతర సంబంధం ఉందని ఆరోపి స్తున్నాడని, దీనిపై చాలా రోజుల నుంచి ఇరువురు మధ్య గొడవలు జరుగుతు న్నాయని సమాచారం. ఈ విషయంలో గత రాత్రి కూడా మరోసారి ఘర్షణ జరిగినట్లు ఇరుగు పొరుగు సమాచారం. మనసులో పెట్టుకుని భర్త రాత్రి కత్తితో నరసకుమారి తలపై కొట్టగా అక్కడికక్కడే మరణించింది. స్థానికుల సమాచారంతో సంఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ పిఎన్డి .ప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి గువ్వల శివయ్య ఫిర్యాదు మేరకు బాల సైదులు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి.శేఖర్ తెలిపారు.



### ఛలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల

# బహిరంగ సభను విజయవంత చేయాలి

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు





**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 9:-** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు దగ్గర నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల బహిరంగ సభ విజవంతంపై బుధవారం మిర్యాలగూడ పట్టణం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డితో కలిసి నియోజకవర్గ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ లో ఈ నెల 27 న పార్టీ అధినాయకులు శ్రీ కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ పుట్టి 25 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారీయెత్తున రజతోత్సవం కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నద్ధమైన విషయం తెలిసిందే. అందులో భాగంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి ఎక్కువ మొత్తములో తరలివెళ్లాడానికి సంసిద్ధంగా ఉండాలని నాయకులకు సూచించారు. నియోజకవర్గము లో అన్నీ గ్రామములో గోడ పోస్టర్స్ ను అంటించాలని, అలాగే వాల్ పెయింటింగ్ ను కూడా వేయించాలని తెలిపారు.. ఎండ తీవ్రత ఎక్కువ గా ఉన్నందున ఎక్కువ శాతం బస్సులు , స్వంత కార్లలో వచ్చేందుకు ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ,అన్నీ గ్రామాల ,పట్టణం నుంచి ఉదయం 9 గంటలకే బయలుదేరే విధముగా చూస్కోవాలని, అలాగే ప్రతి బస్సులో వాటర్ క్యాన్లు మధ్యలో భోజన ఏర్పాటు ఉంటాయని తెలిపారు.. పెద్ద మొత్తములో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి వెళ్ళి సభను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో దుర్గంపూడి నారాయణ రెడ్డి,చింతరెడ్డి శ్రీనివా్సెడ్డి,ఎండి. మోహిసిన్ అలీ,బైరం సంపత్, ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నభిమోజు నాగార్జునచారి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎండి.యూసుఫ్, కుందూరు వీరకోటిరెడ్డి,ఎండి. మాక్ధూమ్ పాషా,మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్రెడ్డి, పాలుట్ల బాబయ్య,ఎండి. ఇలియాస్ ఖాన్, అంగోతు హాతీరం నాయక్, కుర్ర సేవ్య నాయక్, చిర్ర మల్లయ్య యాదవ్, పోకల రాజు,నిమ్మల నవీన్ రెడ్డి, చౌ గాని బిక్షంగౌడ్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, ఒగ్గు జానయ్య, జేరిపోతుల రాములు గౌడ్, దారాగాని వెంకటేశ్వర్లు, అమరావతి సైదులు, సోము సైది రెడ్డి, వెలిటి రామకృష్ణ, జెట్టి లింగయ్య, మిరియాల మధుసూదన్, ధీరావత్ రవి నాయక్, పేరాల కృపాకర్ రావు, కట్టా మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పునాటి లక్ష్మీ నారాయణ, చాంద్ పాషా,కుర్ర శ్రీనునాయక్, మలావత్ రవీందర్నాయక్, పద్మశెట్టి కోటేశ్వరరావు, దస్రునాయక్, సచిన్ నాయక్, బండి వెంకటేశ్వర్లు, టి కోటేశ్వరరావు, నల్లగంతుల నాగభూషణం, మంగ్య నాయక్, కంపసాటి మధుసూదన్, తలకొప్పుల సైదులు, బిక్షానాయక్, రామవతరం, ప్రకాష్ నాయక్, రాజగోపాల్ రావు. పల్లా బిక్షం, కనిగిరి శ్రీను, నక్క నాగరాజు, బంటు రాము, గంగుల బిక్షం, నాగుల్, వినోద్ నాయక్, అనిల్ నాయక్, ఫయాజ్ ఉన్నారు..

### పెంచిన వంట గ్యాస్

# ధరలను తగ్గించాలి : బండి జంగమ్మ

**యాదగిరిగుట్ట, నవభూమి, :** పెంచిన వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని మహిళా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి ప్రధాన రహదారిపై గ్యాస్ బండతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రూడ్ అయిల్ ధరలు నిలకడగానే ఉన్నప్పటికీ గ్యాస్ ధరలు పెంచి ప్రజల మీద భారం మోపుతుందన్నారు. బీజేపీ అనుకూలమైన రాష్ట్రాల్లో ఎన్నికల్లో నామమాత్రంగా గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించిననట్లుగా ప్రకటన చేసి ఎన్నికలు ముగియగానే ధరలను పెంచడం ఆనవాయితీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల ప్రధాన కార్యదర్శి ఆరె పుష్ప, మహిళా నాయకులు ఉట్కూరి బాలమణి, గోద సువర్ణ, ముత్తమ్మ, గుండు మమత, కొన్ని మహేశ్వరి, మమత, లలిత, రాచకొండ భాగ్యమ్మ పాల్గొన్నారు. గౌరాయిపల్లిలో.. కార్పొరేట్ కు రాయితీలు, ప్రజలపై పన్నుల భారాలను మోపుతున్న బీజేపీ ప్రభుత్వం, మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రజలను ఆర్థికంగా దివాలా తీస్తున్నదని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. మండలంలోని గౌరాయిపల్లిలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ సీపీఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసి, ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో గ్యాస్ బండతో నిరసన చేపట్టారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 12 ఏళ్ల కాలంలో ఇప్పటి వరకు 20 సార్లు నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై విపరీత భారం వేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసి డివిజన్ నాయకులు కొంగర సాయిరాం, గ్రామ నాయకులు గడ్డం యాదగిరి, పీఓడబ్ల్యూ జిల్లా నాయకులు కొంగరి ప్రమీల, శ్యామల, లక్ష్మి, పీవైఎల్ నాయకులు గడ్డం శేఖర్, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.



# అభినవ యూత్‌కు ఉత్తమ సామాజిక సేవ అవార్డు

## మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీద అవార్డు అందుకుంటున్న అభినవయుత అధ్యక్షుడు జోగు రవీందర్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 09** పురపాలక కేంద్రానికి చెందిన అభినవ యూత్ అసోసియేషన్ వారికి ఆదివారం గచ్చిబౌలిలోని మెడియేరియంలో న ఫెడరల్ రీసెర్చ్ అండ్ రికగ్నిషన్ కౌన్సిల్ సంస్థ వాళ్ళు నిర్వహించిన గ్లోబల్ ఎక్సలెన్సీ అవార్డ్స్ 2025 లో భాగంగా అభినవ యూత్ నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను దృష్ట ఉత్తమ సామాజిక సేవ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అధ్యక్షుడు జోగు రవీందర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ 2018లో ఏర్పాటు చేసుకున్న యూత్ సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తూ ఎంతోమంది పేద కుటుంబాలకు విరాళాలను సేకరించడంతోపాటు సొంత ంగా విరాళాలను అందజేసి వారి కుటుంబాలకు బాసటగా నిలిచామని ఆయన తెలిపారు. అంతేకాక సామాజిక సేవా విరిగా పాల్గొంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రణాళికతో పనిచేస్తామని ఆయన తెలిపారు. నిరంతరం మాకు ప్రోత్సాహం అందిస్తున్న శివాజీ యువజన సంఘం , ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గాంధీ నగర్‌లో అన్న ప్రసాద కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 9:-** శ్రీరామనవమి వేడుకలలో భాగంగా మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ లో రామాలయం వద్ద కళ్యాణ మండపంలో బుధవారం చిన్నపంగు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమ ముఖ్యఅతిథి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొని అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, 34 వ వార్డు ఇన్చార్జిలు ఉబ్బపల్లి కాశయ్య, ఉబ్బపల్లి మధు, రామాలయం కమిటీ సభ్యులు ఉబ్బపల్లి అంజయ్య, దైద వెంకటేష్, ఉబ్బపల్లి పెద్ద ఎల్లయ్య, దేవయ్య, గూడపూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు



# మిర్యాలగూడలోని 3 సర్కిల్స్ సైజ్ తగ్గించాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 9:-** మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్, తడకమళ్ళ క్రాస్ రోడ్డు, రాంచంద్రగూడెం వై జంక్షన్ లలో గల ఫౌంటెన్స్ వృత్తాలు(సర్కిల్స్)అధిక పరిమాణంలో ఉండటం వాహనదారులకు ఇరుకుగా, ప్రమాద కరంగా నిర్మించడంతో వాటి పరిమాణం తగ్గించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తం సైజ్ తగ్గించాలని, ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పి కె.రాజశేఖర్రాజు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న, ఆర్ అండ్ బి అధికారులు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# గరిడేపల్లి గ్రామపంచాయతీ తనిఖీ చేసిన డిఎల్‌పిఓ నారాయణరెడ్డి

**గరిడేపల్లి నవభూమి** గ్రామపంచాయతీని తనిఖీ చేసిన డి ఎల్ పి ఓ మండల కేంద్రమైన గరిడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని బుధవారం డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయం దగ్గరలో సర్వే నెంబర్ 716 లోని భూమిని ఆయన పరిశీలించారు. ప్రకృతి వనం, సగ్రిగేషన్ షెడ్ , గ్రామపంచాయతీ నర్సరీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరయ్య , పంచాయతీ కార్యదర్శిలు నాగేశ్వరావు, సైదా, ఫీల్డ్ ఆఫీసర్ మేకపోతుల సరిత రావుల వెంకన్న, నర్సిరెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామగ్రామాన పోషణ పక్షం విజయవంతం చేయాలి

## ఎంపీడీఓ శర్మ





**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 9:-** పోషణ పక్షం మంచి కార్యక్రమమని గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ అన్నారు. ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం పర్యటించి ప్రజలకు ముఖ్యంగా మహిళలు, గర్భిణీలు, బాలింతలకు పోషణ గురించి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, స్త్రీ శక్తి సేర్ఫ్ విభాగం స్వయం సహాయక సంఘాల మహిళలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వైద్యారోగ్య శాఖ ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పోషణ పక్షంలో చురుకుగా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తామని కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్కే. మోయిద్ అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పోషణ పక్షం విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎంఇఓ ఎల్.బాలునాయక్ అన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్ పి. కరుణాకర్రావు, సేర్ఫ్ ఎపిఎం కృష్ణమూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాధిక, బిసి కవితలు పాల్గొన్నారు.

# ఉట్లపల్లి పంచాయతీ కార్యదర్శి యాదగిరినీ సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 9:-** విధి నిర్వహణలో అలసత్వం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పెసర యాదగిరిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ నెల 7న ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకెళ్తే గ్రామపంచాయతీ విధుల్లో భాగంగా గ్రామానికి చెందిన రజియా, ఇరుగుదిండ్ల లక్ష్మమ్మలకు చెందిన నివాసగృహాల మోటేషన్ అమలులో సరైన దృవపత్రాలు, ఆధారాలు లేకుండా డిసెంబర్ 30, 2020 సంవత్సరానికి సంబంధించిన రివిజన్ రిజిస్టర్ లో మార్పులు చేసిన ఘటనపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేసిన అధికారులు అతడిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికై ప్రజా దర్బార్

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలోని శాసనసభ్యుల వారి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన బాపట్ల నియోజకవర్గం శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు బాపట్ల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . బాపట్ల నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.రానున్న రోజుల్లో బాపట్ల నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు